క్లుప్తంగా

వరసిద్ధుని సేవలో ప్రముఖులు



మంత్రి ఆర్‌కే రోజాకు స్వామివారి చిత్రపటం ఇస్తున్న ఆలయ ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని ఏపీ టూరిజం, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నరసరావుపేట ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి, యూకో బ్యాంక్ చైర్మన్ సోమశంకర్ ప్రసాద్, దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వెంకటేశు వారికి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులు ఆశీర్వచనం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు డీఆర్వో రాజశేఖర్, యూకో బ్యాంక్ డీజీఎం శశిభూషణ్, ఏజీఎం రామమహేంద్ర రావు, ఆలయ మాజీ ఆలయ చైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ప్రకాశం

ఐరాల: ప్రతి రోజూ యోగాసనాలు వేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాశం అన్నారు. శుక్రవారం మండలంలోని గోవిందరెడ్డిపల్లెలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. సెంటర్‌లో టెలిమెడిసిన్ సేవలపై ఆరా తీశారు. మందుల నిల్వ, రోగనిర్ధారణ సేవలు, ఏఎన్‌ఎం ఆన్‌లైన్ యాప్‌లో నమోదును తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి నెలా 14న వెల్‌నెస్ సెంటర్‌లో ఆరోగ్య, సంక్షేమ దినోత్సవ ఆరోగ్య మేళా నిర్వహించాలన్నారు. అనంతరం హెల్త్ ర్యాలీ నిర్వహించారు. డీపీఎంఓ డాక్టర్ శ్రీనివాస్ సరాఫ్, ఎఫ్‌సీ నోడల్ అధికారి డాక్టర్ సందీప్, డీపీఓ డాక్టర్ రామ్మోహన్, పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, పూర్ణలత, సీహెచ్‌ఓ సుగుణవతి, ఎల్‌డీసీ ఉమాపతి, పీహెచ్‌ఎన్ జీవకళ, హెల్త్ సూపర్‌వైజర్ శంకరమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సత్యవేడు ఎంపీడీఓ మృతికి సంతాపం



ఎంపీడీఓ బాలగణేష్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గుడిపాల: సత్యవేడు ఎంపీడీఓ బాలగణేష్ గుండెపోటుకు గురై మృతిచెందడం బాధాకరమని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ ఉపేంద్ర, సర్పంచ్ రజనీకాంత్ సంతాపం వ్యక్తం చేశారు. బాలగణేష్ మృతికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గుడిపాల ఎంపీడీఓగా బాలగణేష్ రెండేళ్లు పని చేశారంటూ ఆయన సేవలను ప్రస్తుతించారు.

రిజర్వేషన్ల ఫలాలతో బడుగుల అభివృద్ధి



హాజరైన వివిధ దళిత, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు



మాట్లాడుతున్న చిత్తూరు నగర మేయర్ అముద

- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో నగర మేయర్ అముద
- పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ షన్‌మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : అసమానతలు లేని సమ సమాజ స్థాపనే ధ్యేయంగా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి చేశారని నగర మేయర్ అముద అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 132వ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మేయర్‌తోపాటు కలెక్టర్ సగిలి షన్‌మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా మేయర్ మాట్లాడుతూ, ప్రస్తుతం బడుగు బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాల రిజర్వేషన్ల ఫలాలతో అభివృద్ధి చెందుతున్నారంటే అంబేడ్కరే కారణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలనే తాను మేయర్ పదవిలో ఉన్నానన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి అభివృద్ధిలోకి రావాలన్నారు. దళితవాడల్లో శ్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ఆర్థిక సామాజిక అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, దేశంలో పరిపాలనకు దిశానిర్దేశం చేసిన ఘనత అంబేడ్కర్‌కు దక్కిందన్నారు. ప్రపంచ దేశాల్లోని వివిధ రాజ్యాంగాల నుంచి అంశాలను గ్రహించి, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని కీర్తించారు. ఆయన అనుసరించిన మార్గంలో అందరూ సాగాలని ఆకాంక్షించారు. అనంతరం దళిత, గిరిజన సంఘ నాయకులను, డీవీఎంసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ రాజశేఖర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్యలక్ష్మి, ఆర్డీఓ రేణుక, గృహ నిర్మాణ సంస్థ పీడీ పద్మనాభం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, దళిత సంఘాల నాయకులు చెంగయ్య, పులి వారిబాబు, వరదరాజులు, ధనంజయరావు, దామోదరం, రవి, మురగయ్య, డేవిడ్ తదితరులను శాలువలతో సత్కరించారు.

డీఈఓ కార్యాలయంలో ..

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పది పరీక్షల అబ్జర్వర్, జేడీ సర్వీసెస్ మువ్వా రామలింగం, డీఈఓ విజయేంద్రరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కుటుంబాల అభివృద్ధికి సేవలందిస్తున్న ఉద్యోగులకు అంబేడ్కర్ భవనంలో సన్మానించినట్లు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయకం తెలిపారు.



చిత్తూరు కలెక్టరేట్ : అంబేడ్కర్ భవనంలో ఉద్యోగులకు సన్మానం

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

చిత్తూరు అర్బన్: డాక్టర్ అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి స్మరించారు. చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు రఘు, మధు, నీలకంఠేశ్వర రెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు పాల్గొన్నారు.

చిత్తూరులో..

చిత్తూరు రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం చిత్తూరులో దళిత సంఘాలు, పలు ఉద్యోగ సంఘనేతలు, వివిధ రాజకీయపార్టీ నేతలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి దర్గాసర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఏపీఎన్‌జీఓ సంఘ అధ్యక్షుడు రాఘవులు, కార్యదర్శి రఘు, సభ్యులు కోటేశ్వరరావు, రమేష్ తదితరులు విగ్రహానికి అంజలి ఘటించారు. ప్రభుత్వ డ్రైవర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు పన్నీర్ సెల్వం, సభ్యులు రోషన్ బాషా, షణ్ముగం, సురేష్ బాబు, సుబ్బరాజులు, అన్నామలై, గంగాధరం, చంద్ర, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌శేఖర్, సభ్యులు, సీపీఐ, సీపీఎం నాయకులు నాగరాజు, గంగరాజు, చైతన్య, సుబ్రమణ్యం, చిత్తూరు పాస్టర్ యూనియన్ సభ్యులు రమేష్ ప్రసాద్, బాలు, భాస్కర్, సాల్మన్, జీవరత్నం, థామస్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఎంపీడీఓ ఉపేంద్ర, నాయకులు రజనీకాంత్, హరి, వెంకటేష్, సాయి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి



నివాళులర్పిస్తున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు



చిత్తూరు రూరల్ : నివాళులర్పిస్తున్న ఏపీఎన్‌జీఓ నాయకులు



నివాళులు అర్పిస్తున్న జేడీ సర్వీసెస్ మువ్వా రామలింగం, డీఈవో విజయేంద్రరావు



గుడిపాల: మండల పరిషత్ కార్యాలయంలో..

బడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



తవణంపల్లె : అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



పూతలపట్టు : అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

తవణంపల్లె: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ అని, ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని పూతలపట్టు ఎమ్మెలే ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం తవణంపల్లెలో మండల దళిత యువజన సేవా సంఘం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. తొలుత పార్టీ నాయకులు, దళిత సంఘాల నేతలతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. ఆయనతోపాటు జెడ్పీటీసీ సభ్యురాలు వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. అరగొండ కొత్తబస్టాండులో సర్పంచ్ మల్లుదొరై, ప్రశాంత కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కరీం ఆధ్వర్యంలో అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. మండల వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

పూతలపట్టు మండలంలో..

పూతలపట్టు: మండలంలోని రంగంపేట క్రాస్, పి.కొత్తకోట వద్ద నున్న అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి గజమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరి, తన సిబ్బందితో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తలపులపల్లి బాబురెడ్డి అంబేడ్కర్ సేవలను ప్రస్తుతించారు. వ్యాపారవేత్త జగదీశ్వర్‌రెడ్డి పూతలపట్టు నుంచి రంగంపేట క్రాస్ వరకు మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేశారు. అల్పాహారం పంపిణీ చేశారు.ఈ వేర్వేరు కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, రాజారత్నంరెడ్డి, ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, మురళీకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షులు దొరస్వామిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబరు ఖాదర్‌వల్లి, సర్పంచ్ మాసిలామణి, లోకనాథరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: మండలంలోని వైఎస్సార్‌సీపీమాజీ జెడ్పీటీసీ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకలకు జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్, తహసీల్దార్ చిట్టిబాబు హాజరయ్యారు. కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. దళిత నాయకులు దాసరాపల్లె చిట్టిబాబు, పార్టీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కబీర్ బాషా, హరనారాయణ రెడ్డి, రవీంద్రబాబు, పరంధామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐరాల మండలంలో..

ఐరాల: మండల కేంద్రంతోపాటు పొలకల సంతగేటులో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పార్టీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులుర్పించారు.

గొప్ప దార్శనికుడు అంబేడ్కర్

బంగారుపాళెం: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు కీర్తించారు. మండలంలోని మొగిలివెంకటగిరిలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ హాజరయ్యారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి నాయకులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేడ్కర్ సేవలను ప్రస్తుతించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచులు, దీప్తి, ఉమాదేవి, ప్రసాద్‌రెడ్డి, సింగిల్ విండో, ఏఎంసీ చైర్మన్లు దత్తాత్రేయరెడ్డి, నారే సోమశేఖర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌అహ్మద్, మండల విప్ హేమచంద్ర, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు హిద్దు, పార్టీ నాయకులతో పాటు పలువురు పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు. అలాగే బంగారుపాళెంలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు అంబేడ్కర్ చిత్రపటంతో కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్, అన్ని ప్రభుత్వ కార్యలయాలు, గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.



బంగారుపాళెం: మొగిలి వెంకటగిరిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు



యాదమరి : కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్, తహసీల్దార్ తదితరులు



ఐరాల : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కన్వీనర్ బుజ్జిరెడ్డి, నాయకులు

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్తు'



గుడిపాల: చిత్తపారలో ఇంటింటికీ వెళ్లి కలుస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుడిపాల: వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలకు తెలియజేశారు. శుక్రవారం వసంతాపురం, చిత్తపార పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా? అని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సాయి, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, గోపి, రజని, రెడ్డెప్ప, గుండుసాయి, సురేంద్ర, నీల్‌రాజ్, ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

నలిశెట్టిపల్లె పంచాయతీలో..

తవణంపల్లె: మండలంలోని నలిశెట్టిపల్లె పంచాయతీలో శుక్రవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఇళ్ల తలుపులకు జగనన్న స్టిక్కర్లను అంటించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

పోలవరం పంచాయతీలో..

పూతలపట్టు: మండలంలోని పోలవరం పంచాయతీలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వానికి, జగన్నన ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాలను పోల్చి ప్రజలకు అవగాహన కల్పించారు. మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి సర్పంచ్ నిర్మల, ఎంపీటీసీ కృష్ణమ్మ, సచివాల కన్వీనర్ నిరంజన్‌రెడ్డి, ఉదయభాస్కర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎస్ సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొగిలి వెంకటగిరిలో..

బంగారుపాళెం: మండలంలోని మొగిలి వెంకటగిరిలో శుక్రవారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సర్పంచ్ దీప్తిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



తవణంపల్లె : నారసింహనపల్లెలో..



పూతలపట్టు : పోలవరంలో గ్రామస్తులకు కరపత్రం ఇస్తున్న సుధాకర్‌రెడ్డి



బంగారుపాళెం: మొగిలి వెంకటగిరిలో..

బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం కృషి



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

- చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- సమస్యలు పరిష్కరిస్తానని హామీ

చిత్తూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక 40వ డివిజన్ తంగవేలు కాలనీలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. ఇంటి స్థలం లేని పేదలందరికీ పట్టాలు ఇస్తున్నామన్నారు. నాడు-నేడుతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టామన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

ఆయా ప్రాంతాల్లో స్థానికులు మురుగు కాలువలు నిర్మించాలని, కల్వర్టు నిర్మించాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. బోరు రిపేరు చేసి తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గణేష్, నాయకులు అప్పు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తోటపాళ్యంలో గడప గడపకు..

స్థానిక 41వ డివిజన్ తోటపాళ్యంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించనున్నారు.

జగనన్నతోనే సంక్షేమం



దిగువ మోదలపల్లెలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

తవణంపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాల అమలుతో ప్రజా సంక్షేమానికి పట్టం కట్టారని, సంక్షేమ లబ్ధితో లక్షలాది కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారాయని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం దిగువ మోదలపల్లె పంచాయతీలో పాన్నేడుపల్లె, చిగరాకుల పల్లె, జి.వడ్డిపల్లె, దిగువ మోదలపల్లె కాలనీలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని తెలియజేశారు. అనంతరం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమ వైద్య సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలను తెలుసుకున్నారు. అలాగే జి.వడ్డిపల్లెలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో అధికారులు, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు టి.పుత్తూరులో..

మండలంలోని టి.పుత్తూరు పంచాయతీలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.